జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 6-6-2026 పేజీలు : 8

కొత్తగూడెం, జూన్ 5

జూన్ నెల వచ్చిందంటే చాలు.. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో రైళ్లు పరుగెడుతుంటాయి. ఇదే నెలలో పాఠశాలలు, కళాశాలలు ఆరంభం కావడం, వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టనుండడంతో కావాల్సిన ఫీజులు, పెట్టుబడుల కోసం నానా తంటాలు పడాల్సి వస్తున్నది. తమకు వచ్చే డబ్బుల కోసం ఎదురు చూడకుండా కొందరు తాత్కాలికంగా సర్దుబాటు చేసుకోవడంతో పాటు మరికొందరు అప్పుల కోసం వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరుగుతున్నారు. వేసవి సెలవులు ముగిసిన తర్వాత యేటా జూన్ 12వ తేదీ నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఆరంభం కానుండగా, మొదటి వారంలో జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలతో పాటు ఇతరత్రా వృత్తి విద్యా కళాశాలలు కూడా ఆరంభం కానున్నాయి. ఈ సమయంలో తమ పిల్లలను పాఠశా లలు, కళాశాలలకు పంపించేందుకు సన్నద్ధం కావాల్సి ఉంటుంది. పిల్లలకు మంచి చదువులు చదివించాలనే తాపత్రయం చాలా మంది తల్లితండ్రుల్లో ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఎలాంటి ఖర్చు లేకుండా విద్యాభ్యాసం అందే అవకాశాలున్నప్పటికీ, ఒకరిని చూసి మరొకరు మెజారిటీ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదివించేందుకు ఆరాట పడుతున్నారు.

# జూన్ కష్టాలు




- ప్రారంభంకానున్న పాఠశాలలు - పిల్లల చదువుల ఖర్చులు - సాగు కోసం రైతుల పెట్టుబడులు - పేద, మధ్య తరగతి - కుటుంబాలకు ఆర్థిక కష్టాలు



### భూభారతి, సాదా బైనామా దరఖాస్తుల

## పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 05 ,(ప్రజా జ్యోతి)**
జిల్లాలో భూభారతి, సాదా బైనామా, ఇతర భూసేకరణకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి అశ్వాపురం, మణుగూరు, పినపాక, అశ్వారావుపేట, దమ్మపేట, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల తహసీల్దార్లు, ఆర్ఐలు, సర్వేయర్లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

మిగతా 8లో...

### నక్సలైట్ల ఆయుధాలు

## స్వాధీనం

**చర్ల, జూన్ 05:(ప్రజా జ్యోతి):**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలు చేపట్టిన కూంబింగ్ ఆపరేషన్‌లో నక్సలైట్లు గతంలో దాచిపెట్టిన ఆయుధాలు మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నక్సల్ కార్యకలాపాల నియంత్రణ కోసం నిర్వహిస్తున్న ఏరియా డామినేషన్ కార్యక్రమంలో భాగంగా ఈ విజయాన్ని సాధించారు.కిస్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమ్మాడోంగ్ అటవీ ప్రాంతంలోని కొండ ప్రాంతంలో నక్సలైట్లు రహస్యంగా నిల్వ ఉంచిన డంప్‌ను భద్రతా బలగాలు గుర్తించాయి.

మిగతా 8లో...

# మొక్కలతోనే మనవాళికి మనుగడ సాధ్యం



**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:**
మొక్కలతోనే మానవాళికి మనుగడ సాధ్యమని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇల్లందు కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున కేవలం మొక్కలు నాటడానికో లేదా పర్యావరణం గురించి గొప్పగా ఉపన్యాసాలు చెప్పడానికో పరిమితం కాకూడదన్నారు. ఇది మన ఉనికిని కాపాడుకోవడానికి పునరంకితం కావాల్సిన రోజు అని గుర్తు చేశారు. మానవ పర్యావరణం పై ఐక్యరాజ్యసమితి సమావేశం ప్రారంభించిందని, 1972 జూన్ 5వ తేది నుంచి 16వ తేది వరకు మానవ పర్యావరణంపై ఐక్యరాజ్యసమితి సమావేశం జరిగిందని, 1972లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ద్వారా ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఏర్పాటు చేయబడిందని పేర్కొన్నారు. 1973లో మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకున్నారని, అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం పర్యావరణాన్ని రక్షించడం కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ఆర్టికల్ 51 ఏ(జీ) ప్రకారం అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులను రక్షించడం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతని గుర్తు చేశారు. ఆర్టికల్ 21 జీవించే హక్కును ప్రసాదిస్తుందని, కలుషితం లేని స్వచ్ఛమైన గాలి, నీరు పొందడం కూడా ఆ జీవించే హక్కులో భాగమేనని గౌరవ సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీం కోర్టు) పలు తీర్పులలో స్పష్టం చేసిందన్నారు. మనం చూస్తున్న గ్లోబల్ వార్మింగ్, అకాల వర్షాలు, తీవ్రమైన ఎండలు అన్నీ పకృతిని మనం నిర్లక్ష్యం చేయడం వల్ల వస్తున్న ముప్పులేనని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, నీటిని వృధా చేయకపోవడం, చెట్లను నరకకుండా కాపాడుకోవడం వంటి చిన్న మార్పులు మన ఇళ్ల నుంచే ప్రారంభం కావాలని సూచించారు. చట్టాలు పకృతిని రక్షించడానికి మార్గదర్శకాలను ఇస్తాయని, వాటిని అమలు చేయాల్సింది సమాజమే అని, కోర్టులలో కేసులు పరిష్కరించడం ఎంత ముఖ్యమో, మన తరువాత తరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టి. ఇందిరా, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పోలీస్, ఫారెస్ట్, ఎక్సైజ్, కోర్టు సిబ్బంది, కోర్టు గుమస్తాలు పాల్గొన్నారు.

## డాన్స్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:**
కీర్తిశేషులు బాల, సాయి ల జ్ఞాపకార్థం వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో, వీబిసిసి యూత్ సహకారంతో ఈనెల 14న ఇల్లందులో నిర్వహించనున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి డాన్స్ పోటీల బ్రోచర్ ను శుక్రవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆవిష్కరించారు. సందర్భంగా తుంబురు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కళలు వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణకు, ఆత్మవిశ్వాసానికి పునాది వేస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన యువత తమ ప్రతిభను చాటుకునేందుకు ఈ పోటీలు ఒక వేదికగా నిలుస్తాయని తెలిపారు. నిర్వాహకులు చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. పోటీల్లో పాల్గొనే



ప్రతి ఒక్కరూ గెలుపోవటములను సమానంగా స్వీకరించి, క్రీడా స్ఫూర్తితో తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. అనంతరం నిర్వాహకులు కదారి వెంకటేష్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల డాన్స్ పోటీలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి లు హాజరు కానున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు కదారి వెంకటేష్ -- 8374579497, 7989163958, సాయి మాస్టర్ -- 9030099139 లలో సంప్రదించాలని కోరారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా ముదిగొండ శ్రీనివాసరావు**

**ప్రధాన కార్యదర్శిగా గడ్డం ఉదయ్ కుమార్ - కోశాధికారిగా షేక్ బషీర్**



**ములకలపల్లి, జూన్ 05, ప్రజాజ్యోతి :**
ములకలపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలను శుక్రవారం సీనియర్ జర్నలిస్టు ఎండి ఉస్మాన్ ఖాన్, గౌరవ అధ్యక్షుడు పువ్వాల శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు ముదిగొండ శ్రీనివాసరావు ఎంపిక కాగా, గౌరవ అధ్యక్షుడిగా అయితా శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం ఉదయ్, కోశాధికారిగా షేక్ బషీర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ, మండలంలోని జర్నలిస్టుల సంక్షేమం, ప్రెస్ క్లబ్ అభివృద్ధి, విలేకరుల ఐక్యత కోసం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి, ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేసే దిశగా పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యవర్గ సభ్యులుగా పువ్వాల శ్రీనివాసరావు, బండారి శివప్రసాద్, బజ్జూరి ఈశ్వర్‌రావు, మడివి రాంబాబు, అడపా సురేష్, బుక్క సాగర్, గరికె యాదగిరి, రామాచారి, రాజేంద్ర, సునీల్, సుభాష్‌లు ఉన్నారు. నూతన కార్యవర్గ ఎన్నిక సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, జర్నలిస్టులు నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళల సంక్షేమానికి పెద్దపీట



**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:**
మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం అందజేసే ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన మహిళకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కుష్బూ మున్నా, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆజామ్, వార్డు ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ గా సందీప్

**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:**



ఇల్లందు మున్సిపల్ కమిషనర్ గా ఎస్ సందీప్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రూప్ 1 ఆఫీసర్ గా ఎంపికై, ట్రైనింగ్ పూర్తి చేసుకొని మొదటి పోస్టింగ్ లో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ గా రావడం జరిగిందని తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సలహాలు, సూచనలు, మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అగ్రభాగాన నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా వచ్చి తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

## మున్సిపల్ ఇంచార్జ్ మేనేజర్ గా శ్రీనివాస్

**ఇల్లందు, జూన్ 5, ప్రజాజ్యోతి:**



ఇల్లందు మున్సిపాలిటీ ఇంచార్జ్ మేనేజర్ గా ఇందూరి శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇల్లందు మున్సిపాలిటీ ఆర్ఐ గా పనిచేస్తున్న శ్రీనివాస్ ను ఇంచార్జ్ మేనేజర్ గా నియమించారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## దేవరపల్లిలో పర్యావరణ నోత్సవ కార్యక్రమం

**చర్ల, జూన్ 05:(ప్రజాజ్యోతి):**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల మండలం దేవరపల్లి గ్రామపంచాయతీలో ఐటీసీ ఎంఎస్కే బంగారు భవిష్యత్తు వారి సహకారంతో మైరాడ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మైరాడ సోషల్ మొబిలైజర్లు నాగేశ్వరరావు, నవీన్, కార్యదర్శి ప్రియదర్శిని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కలు మన జీవనాధారమని, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో వాటి పాత్ర ఎంతో కీలకమని వివరించారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ బీట్ అధికారులు రమేష్, శ్రీలత, రమావతి, నాగేశ్వరరావు పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ సుజాత, ఉపసర్పంచ్ జ్యోతి, వార్డు సభ్యులు, అటవీశాఖ అధికారులు, గ్రామ కార్యదర్శి, ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, హెల్త్ వర్కర్లు, గ్రామ ప్రజలు , హెల్త్ వర్కర్ రాధ, ఆదివాసీ నాయకులు తెల్లం కన్నయ్య, లక్ష్మణ్, చిన్నబాబు, విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడితేనే రేపటి భవిష్యత్తు సురక్షితం

## - సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి




**ములకలపల్లి, జూన్ 05 ప్రజాజ్యోతి:**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మూకమామిడి గ్రామ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని మూకమామిడి గ్రామపంచాయతీలో శుక్రవారం గ్రామ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి అధ్యక్షతన గ్రామసభ లో ఆమె మాట్లాడారు. మన జీవనానికి పర్యావరణమే ఆధారమని, ప్రకృతిని కాపాడితేనే రేపటి భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. పరిశుభ్రమైన గాలి, స్వచ్ఛమైన నీరు, పచ్చని చెట్లు మన ఆరోగ్యానికి ఎంతో అవసరమని చెప్పారు. కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు, అడవుల నరికివేత వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పంచాయతీ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శి ఇస్లావత్ సునేష్, వార్డు సభ్యులు సున్నం భద్రమ్మ, బచ్చల చైతన్య కుమారి, కీసరి రాజ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు వేప విజయ, మడకం రాధ, రమాదేవి, వట్టం జయ, రవ్వ వసంత, మహాలక్ష్మి, ఆశా వర్కర్లు గూగుల్ జ్యోతి, కనితి జయ, సున్నం లక్ష్మి, వరలక్ష్మి, వివోఏ స్వయం లలిత, ముత్యం బిక్షం, కొమరం కృష్ణ, గద్దం వెంకటేష్, సిగ శంకర్, సాంబ, శ్రీను, వెంకటేష్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం పునఃస్థాపన కై జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు వినతి పత్రం అందజేసిన ప్రతినిధులు, దళిత సంఘాల యువజన నాయకులు



**అశ్వాపురం, జూన్ 5, ప్రజా జ్యోతి పత్రిక**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో రహదారి అంబేద్కర్ సెంటర్ కోడలిలో గతంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులు రాత్రికి రాత్రే తొలగించిన ఘటనపై దళిత సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విగ్రహాన్ని తిరిగి అదే ప్రాంతంలో పునఃస్థాపన చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ విగ్రహం దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక అని, విగ్రహాన్ని తొలగించినప్పటి నుంచి పది రోజుల నుండి వివిధ రూపాల్లో నిరసనలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజల మనోభావాలను గౌరవిస్తూ అంబేద్కర్ విగ్రహ పునఃస్థాపనకు జిల్లా యంత్రాంగం వెంటనే అనుమతి మంజూరు చేయాలని కోరారు. విగ్రహం ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు, నిబంధనలను పాటించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంలో అధికారులు సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జాయింట్ కలెక్టర్ సంబంధిత అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు దళిత సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున రావు,, గద్దల నాగేశ్వరరావు, భూక్యా చందులాల్, గద్దల రామకృష్ణ, మేకల భాస్కర్, చెట్టి సురేష్ పలువురు దళిత సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పరిశ్రమల అభివృద్ధికి అధికారులు మార్గదర్శకులుగా వ్యవహరించాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్05 ,(ప్రజాజ్యోతి)**
పరిశ్రమల అభివృద్ధికి అధికారులు మార్గ దర్శకులుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అంకితం అధికారులకు సూచించారు, శుక్రవారం స్థానిక ఐ డి ఓ సి కార్యాలయంలో జరిగిన పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన సలహాలు, సహాయ సహకారాలు అందించి కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం కల్పించాలని అన్నారు. పరిశ్రమల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధి కోసం ఐటీసీ, పాలిటెక్నిక్ , ఇతర సాంకేతిక విద్యా కోర్సులపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నూతన కోర్సుల వివరాలతో కూడిన కరపత్రాలను అందుబాటులో ఉంచి విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు.సమావేశంలో భాగంగా టీజీఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అందిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. మొత్తం 50 దరఖాస్తులు అందగా, వాటిలో 39 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఒక దరఖాస్తు తిరస్కరించగా, మిగిలిన దరఖాస్తులు వివిధ దశల్లో పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల సేవా రంగ సంస్థలకు పెట్టుబడి రాయితీ పథకం అమలు, దరఖాస్తుల స్థితిగతులపై కూడా చర్చించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. క్లస్టర్ అభివృద్ధి, స్థానిక వనరుల ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాల పురోగతిపై కూడా సమీక్ష నిర్వహించారు. యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించేలా ఉద్యోగ మేళాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. పరిశ్రమల సంఖ్యను పెంచి జిల్లాను పారిశ్రామికంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డేవిడ్ రాజు ఏపీఓ జనరల్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఎల్ డి ఎం రామిరెడ్డి, మెప్మా పీడీ రాజేష్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంగామ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**చర్ల, జూన్ 05:(ప్రజాజ్యోతి):**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చర్ల మండలంలోని ఉప్పరగూడెం గ్రామపంచాయతీలో శుక్రవారం స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో ఈదయ్య మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.గ్రామ సర్పంచ్ సోయం నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. మొక్కలను నాటడం మాత్రమే కాకుండా అవి పెద్ద చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఉప్పరగూడెంను హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.స్వచ్ఛ తెలంగాణ--2026 కార్యక్రమంలో భాగంగా ఇంటి వద్దే చెత్తను తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక సంరక్షణ చెత్తగా వేర్వేరుగా వర్గీకరించాలని సూచించారు. చెత్తను సరైన విధంగా వేరు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాలు,




పట్టణాలు పరిశుభ్రంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. ప్రజలు చెత్త నిర్వహణ నియమాలను పాటించి స్వచ్ఛ తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా పలు మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ప్రతి ఇంటా కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పలువురు వక్తలు సూచించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య, ఉప్పరగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి, పంచాయతీ సిబ్బంది, హౌసింగ్ ఏఈ, గ్రామ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వీవో లీడర్లు, అటవీ శాఖ బీట్ అధికారి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల సాధికారతకు ప్రతీకగా సైకిల్ ర్యాలీ

## ములకలపల్లి సర్పంచ్ చంద్రలేఖ

**ములకలపల్లి, జూన్ 05, ప్రజాజ్యోతి:**
బాలికల్లో ఆత్మవిశ్వాసం, స్వయం సమృద్ధి, స్వతంత్ర భావనలను పెంపొందించే లక్ష్యంతో మహిళా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం "స్నేహ కిషోర--బాలికల స్వతంత్ర ప్రయాణం" ద్విచక్ర సైకిల్ శిక్షణ, ర్యాలీ కార్యక్రమాన్ని మండలంలో మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఐదు గ్రామాల బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ చంద్రలేఖ, ఉపసర్పంచ్ లలితారావు ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి బాలికలు అన్ని రంగాల్లో రాణించే



సామర్థ్యం కలిగి ఉన్నారని, ఆత్మవిశ్వాసం, స్వయం ఆధారిత నైపుణ్యాలు వారి భవిష్యత్ విజయాలకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు. బాలికల సాధికారత కోసం ప్రభుత్వం, మహిళా సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సైకిల్ శిక్షణలో ప్రతిభ కనబరిచిన బాలికలకు సర్పంచ్ చంద్రలేఖ, ఉపసర్పంచ్ లలితారావు తమ సొంత ఖర్చులతో బహుమతులు అందజేసి అభినందించారు. బాలికలు విద్యతో పాటు క్రీడలు, సామాజిక కార్యక్రమాల్లోనూ ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం నర్సయ్య, ఏపీఎం రామ్‌కుమార్, వీవోలు, వీవోఏలు, మహిళా సంఘాల సభ్యులు, సీసీ సిబ్బంది, ఐదు గ్రామాల పరిధిలోని బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం



**చర్ల, జూన్ 05 :(ప్రజాజ్యోతి):**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల మండలం సత్యనారాయణపురంలోని సీఆర్పీఎఫ్ 81వ బెటాలియన్ క్యాంపులో శుక్రవారం మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ అధికారులు హరిత సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి 81వ బెటాలియన్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్, సెకండ్ ఇన్ కమాండెంట్ సంతోష్ సింగ్ చౌహన్, డిప్యూటీ కమాండెంట్ రాజేష్ దోగ్రా ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రకృతిని సంరక్షించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం కారణంగా ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని, దీనిని అధిగమించేందుకు చెట్ల పెంపకమే ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. దేశ భద్రతతో పాటు ప్రకృతి సంరక్షణలోనూ సీఆర్పీఎఫ్ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తోందని చెప్పారు. క్యాంపు పరిసరాలను మరింత పచ్చదనంతో నింపేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, జవాన్లు వివిధ రకాల నీడనిచ్చే, పూలు పూసే మొక్కలను నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేసి ప్రకృతి సంరక్షణకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. ఫైజీ, ఇన్స్పెక్టర్ రాంచందర్, ఇన్స్పెక్టర్ నేగి, కమల్ పాఠక్ (ఎస్ఎం), జే. గజరాజ్ సింగ్‌తో పాటు సీఆర్పీఎఫ్ అధికారులు, జవాన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పచ్చదనం పెంపు ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడాలనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

# పచ్చదనం పెంచితేనే భవిష్యత్‌కు భరోసా

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 6వ బెటాలియన్‌లో మొక్కల నాటకం**

**ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి సంరక్షించాలి : కమాండెంట్ పి.సి.వి. రమణ**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 5 ( ప్రజాజ్యోతి )**
పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించాలంటే మొక్కల పెంపకమే ఉత్తమ మార్గమని 6వ బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం పరిధి చాతకొండలోని 6వ బెటాలియన్ ప్రాంగణంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కమాండెంట్ పి.సి.వి. రమణ మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి కనీసం పది మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని



చెప్పారు. బెటాలియన్ పరిసరాలను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు నిరంతరం మొక్కల పెంపక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు హెచ్. అబ్దుల్ రషీద్, కె. శంకర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు జె. లెనిన్ బాబు, సీహెచ్.వి. శ్రీనివాస రెడ్డి, జి.వి. రామారావు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

# జాతీయ హాకీ బరిలో భవిత

**చర్ల, జూన్ 05 :(ప్రజాజ్యోతి):**
చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందిన బప్పీ భవిత అఖిల భారత జాతీయ హాకీ పోటీలకు ఎంపికై మండలానికి గర్వకారణంగా నిలిచింది. ప్రతిభ, కృషి, పట్టుదలతో హాకీ క్రీడలో రాణిస్తున్న భవిత తెలంగాణ హాకీ జట్టు తరఫున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకుంది. భవిత తండ్రి తడికెల అజయ్ కుమార్, తల్లి స్వర్ణకుమారి. ప్రస్తుతం ఆమె పాల్వంచ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. చిన్నప్పటి నుంచే క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ హాకీ సాధనలో నిమగ్నమైన భవిత అనేక పోటీల్లో ప్రతిభ చాటుకుని జాతీయ స్థాయికి ఎదిగింది. గుజరాత్ రాష్ట్రంలోని వడోదరలో ఈ నెల 5, 6, 7 తేదీలలో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ హాకీ టోర్నమెంట్‌లో తెలంగాణ జట్టు తరఫున భవిత బరిలోకి దిగనుంది. ఈ పోటీల్లో ఆమె తన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు,




క్రీడా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కఠోర శ్రమ, నిరంతర సాధనతో ఈ స్థాయికి చేరుకున్న భవిత భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. భవిత ఎంపిక సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల నాయకులు ఆమెను అభినందించి జాతీయ స్థాయి పోటీల్లో విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. లింగాపురం గ్రామానికి చెందిన ఈ యువ క్రీడాకారిణి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కల నాటిన ఎస్పీఎఫ్ సిబ్బంది

**ఎస్పీఎఫ్ సిబ్బందికి 10 కిలోమీటర్ల పరుగు పోటీ**

**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 2026లో భాగంగా పాల్వంచలో ప్రత్యేక కార్యక్రమాలు.**




**పాల్వంచ, జూన్ 5, (ప్రజాజ్యోతి):**
తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (టీజీఎస్పీఎఫ్) ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల్వంచలోని ఎస్పీఎఫ్ మైదానంలో మొక్కల నాటకం, 10 కిలోమీటర్ల పరుగు పోటీలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా ఆదేశాల మేరకు, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక--2026 కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాలు చేపట్టారు. అదనపు కమాండెంట్ పి. కోటేశ్వరరావు, సహాయ కమాండెంట్ ఎస్. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన 10 కిలోమీటర్ల పరుగు పోటీల్లో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు తోకల జగన్నాథం--లక్ష్మమ్మ సేవాసమితి తరఫున రాందాస్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కమాండెంట్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన సహాయ కమాండెంట్ ఎస్. చంద్రశేఖర్, ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వృత్త పరిశీలకుడు డి. కిరణ్, ఉప పరిశీలకుడు రాజ్‌కుమార్, రాందాస్‌తో పాటు ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎస్పీ సతీష్ కుమార్.

**ప్రజలకు మర్యాదపూర్వక సేవలు అందించాలి.**

**?సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సిబ్బందికి సూచన.**

**పాల్వంచ, జూన్ 5, (ప్రజాజ్యోతి):**



పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ శుక్రవారం పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, నిర్వహణ విధానం, వివిధ రికార్డులు, కేసుల నమోదు వివరాలను పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమైన ఆయన, స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని, కేసుల పరిష్కారంలో వేగం పెంచి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలానుగుణంగా పోలీసింగ్ విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో సమర్థతతో పాటు వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని డీఎస్పీ సతీష్ కుమార్ సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీ సందర్భంగా పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు వ్యతిరేకంగా జూన్ 10న కలెక్టరేట్ ముట్టడి

### ప్రజలు, కార్మికులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**



**పాల్వంచ, జూన్ 5, ప్రజాజ్యోతి:** దేశంలో నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా విమర్శించారు. ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం తగ్గించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.శుక్రవారం పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో నిర్వహించిన సీపీఐ పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా సామాన్య ప్రజల జీవనం రోజురోజుకు భారంగా మారుతోందని, ధరల పెరుగుదలపై ప్రజలు గళం విప్పాలని పిలుపునిచ్చారు.జూన్ 10న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మహా ధర్నా, కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో ప్రజలు, కార్మికులు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ ప్రజల సమస్యలపై నిరంతరం స్పందించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, ప్రజల పక్షాన నిలబడి పోరాడినప్పుడే పార్టీకి మరింత బలం చేకూరుతుందని అన్నారు.కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో అభివృద్ధి పనులు వేగవంతమవుతున్నాయని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నాయని పేర్కొన్నారు. ఆ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడం పార్టీ శ్రేణుల బాధ్యత అని అన్నారు.సీపీఐ పార్టీ శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన ఉద్యమ పార్టీ అని, త్యాగాలు, పోరాటాల పునాదిపై నిలిచిన కమ్యూనిస్టు ఉద్యమం మరింత బలోపేతంగా ముందుకు సాగుతుందని చెప్పారు. ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి కొందరు విమర్శలు చేస్తున్నారని, వాటిని ప్రజలే తిప్పికొడతారని వ్యాఖ్యానించారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పొరేటర్లు గుర్రం వెంకటేశ్వర్లు, నామ కీర్తి, నూనావత్ శ్యామల, గొర్లె అన్నపూర్ణ, జిల్లా సమితి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

**- ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి - జే సీతారామయ్య**




**టేకులపల్లి,జూన్05,ప్రజాజ్యోతి:** భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా స్థాయి ఐఎఫ్టియు రాజకీయ శిక్షణ తరగతులు జూన్ 10న ఇల్లందులో నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జే. సీతారామయ్య పేర్కొన్నారు. ఈ క్లాసులకు సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.శుక్రవారం టేకులపల్లి ఐఎఫ్టియు ఏరియా కమిటీ సమావేశం మండల అధ్యక్షులు బోడ మంచ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో సీతారామయ్య పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు . ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో జాతీయ కార్మికోద్యమాలు జాతీయ నాయకులు సాదినేని. వెంకటేశ్వరరావు అంతర్జాతీయ కార్మికో ద్యమాలు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ నాలుగు లేబర్ కోడులు కార్మిక వర్గం పై వాటి ప్రభావం ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి జే. సీతారామయ్య, ఐ ఎఫ్ టి యు కర్తవ్యాలను జిల్లా అధ్యక్షులు కే. సారంగపాణి వివరిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మూడ్ బిచ్చు,సరికొండ,జంపన్న,డి. ప్రసాద్, రత్నాచారి,మధు, కానుగుల వెంకన్న,మేకల వినోద్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్‌లో నూతన పవర్ డ్రిల్ బోర్‌కు శంకుస్థాపన

### తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు.

### కాలనీవాసులకు మెరుగైన నీటి సౌకర్యం కల్పించడమే లక్ష్యం



**పాల్వంచ, జూన్ 5, ప్రజాజ్యోతి:** పట్టణంలోని 2వ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ బొడ్డురాయి సెంటర్‌లో నూతన పవర్ డ్రిల్ బోర్ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. 2వ డివిజన్ కార్పొరేటర్ భవిత కిరణ్ మాలంపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితా కుమారి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో 5వ డివిజన్ కార్పొరేటర్ నూకల సరిత, 1వ డివిజన్ కార్పొరేటర్ సుగుణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భవిత కిరణ్ మాలంపాటి మాట్లాడుతూ, ప్రశాంత్ నగర్ కాలనీలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన పవర్ డ్రిల్ బోర్ ఏర్పాటు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. బోర్ నిర్మాణం పూర్తయిన అనంతరం కాలనీవాసులకు మెరుగైన తాగునీటి సౌక ర్యం అందు బాటులోకి వస్తుందని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తు న్నామని ప్ర జాప్రతిని ధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ముద్రబోయిన శ్రీనివాస్, గుండా శేఖర్ రెడ్డి, గల్లా రాహుల్, కాటి స్వామి, అజ్మీర చరణ్, మాలంపాటి సుజన్ కుమార్, గంట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తహసీల్దారు కార్యాలయం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**టేకులపల్లి,జూన్05,ప్రజాజ్యోతి**

:టేకులపల్లి తహసీల్దారు కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి రెవెన్యూ సమస్యలు ఉన్నాయా అని తహసీల్దారు వీరభద్రంను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యత, దరఖాస్తుల పరిష్కార విధానం, కార్యాలయ నిర్వహణ తీరుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అనంతరం ప్రజావాణి, భూభారతి, సాదా బైనామా, జనన--మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తదితర దరఖాస్తుల స్వీకరణ, పరిష్కార ప్రక్రియ, పెండింగ్ దరఖాస్తుల వివరాలను సమీక్షించారు. దరఖాస్తుల నమోదు, పరిష్కార స్థితికి సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని తాసిల్దార్ వీరభద్రం ను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయకపోవడాన్ని గమనించిన కలెక్టర్, వాటి నిర్వహణపై అధికారులను ప్రశ్నించారు. భద్రతా పరంగా సీసీ కెమెరాలు కీలకమని, వెంటనే అవసరమైన మరమ్మతులు చేపట్టి అన్ని కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయ కార్యకలాపాల పర్యవేక్షణకు సీసీ కెమెరాల వ్యవస్థ సమర్థవంతంగా ఉండాలని సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, సమయపాలన పాటించాలని కలెక్టర్ అంకిత్ తెలిపారు.కార్యాలయానికి వచ్చే ప్రతి పౌరునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత రెవెన్యూ అధికారులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

### ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలి.

### సీపీఐ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా భారీ రక్తదాన శిబిరం



**పాల్వంచ, జూన్ 5, ప్రజాజ్యోతి:** రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేక మంది రోగులకు రక్తదాతలు ఆశాకిరణాలుగా నిలుస్తారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 47వ డివిజన్ సీపీఐ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు (జీవీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాత పాల్వంచలో కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సహకారంతో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూతి గణేష్ కలిసి ప్రారంభించారు.శిబిరం ప్రారంభం అనంతరం డివిజన్‌లో మొక్కలు నాటి గుర్రం వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా రక్తదానం వైపు అడుగులు వేయడం అభినందనీయమన్నారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని, సమాజంలో సేవాభావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తూ ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకునేలా గుర్రం వెంకటేశ్వర్లు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. వైద్య సేవలందించడంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అందిస్తున్న సేవలు కూడా ప్రశంసనీయమని అన్నారు.సమాజంలో మానవత్వాన్ని చాటే ప్రతి కార్యక్రమానికి సీపీఐ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎస్.ఏ. రెహమాన్, గౌస్ పాషా, అహ్మద్ జానీ, మస్తాన్, ఆలపాటి ప్రసాద్, కరీం, నాగేశ్వరరావు, కృష్ణ, వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరానికి యువత, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు విశేష స్పందన కనబరిచారు.

# క్రీడా ప్రాంగణమా.. ఆకతాయిల నిలయమా..?

**రూ.1.35 కోట్ల నిధులు.. ప్రజలకు ప్రయోజనం శూన్యం..!**

**పూర్తికాని పనులు.. పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు - క్రీడలకు బదులు మద్యం పార్టీలే..!**



కొత్తగూడెం, జూన్ 5 (ప్రజాజ్యోతి)

యువత క్రీడల్లో రాణించేందుకు, ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నిర్మించాల్సిన తెలంగాణ క్రీడా ప్రాంగణం ప్రస్తుతం మందుబాబులు, ఆకతాయిల స్వైర విహార కేంద్రంగా మారింది. కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన పనులు ఏళ్ల తరబడి సాగుతుండగా ఏర్పాటు చేసిన సౌకర్యాలు ప్రారంభం కాకముందే ధ్వంసమవుతున్నాయి. క్రీడా ప్రాంగణంతో పాటు లక్షల రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సామాగ్రి కూడా ప్రజలకు ఉపయోగపడకుండానే నిరుపయోగంగా పడి ఉండటం విమర్శలకు తావిస్తోంది. పనుల నాణ్యత, అధికారుల పర్యవేక్షణ, కాంట్రాక్టర్ల బాధ్యతపై స్థానికులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం ప్రాంతంలో శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు ప్రభుత్వం రూ.1.35 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసింది. అయితే నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రాంగణం ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**మందుబాబుల అడ్డాగా ప్రాంగణం..!**

పగలు, రాత్రి తేడా లేకుండా మందుబాబులు క్రీడా ప్రాంగణంలోకి ప్రవేశించి బహిరంగంగా మద్యం సేవిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మద్యం తాగిన తర్వాత ఖాళీ సీసాలను అక్కడే పడేయడం, పగులగొట్టడం నిత్యకృత్యంగా మారిందంటున్నారు. గాజు ముక్కలు చెల్లాచెదురుగా ఉండటంతో అక్కడికి వచ్చే చిన్నారులు, వాకింగ్‌కు వెళ్లేవారు గాయాలపాలయ్యే పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. ప్రధాన ద్వారానికి తాళాలు లేకపోవడంతో ఎవరికి వారు ఇష్టానుసారంగా లోనికి ప్రవేశిస్తున్నారు. కొందరు ప్రాంగణాన్నే బహిరంగ మరుగుదొడ్డిగా మార్చేయడంతో దుర్వాసన, అపరిశుభ్రత నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రారంభానికి ముందే శిథిలమైన వాకింగ్ ట్రాక్**

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మించిన వాకింగ్ ట్రాక్ ఇప్పటికే ధ్వంసమైంది. నిర్మాణ సామాగ్రి తరలింపు పేరుతో భారీ వాహనాలు తిరగడంతో ట్రాక్ పలుచోట్ల దెబ్బతిన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రారంభానికి ముందే ట్రాక్ ఈ స్థితికి చేరడం పనుల నాణ్యతపై అనుమానాలకు తావిస్తోంది. లక్షల రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు సైతం ప్రజలకు అందుబాటులోకి రాకముందే నిరుపయోగంగా మారుతున్నాయి. సరైన నిర్వహణ లేకపోవడంతో ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సామాగ్రి వృథాగా పడి ఉండటం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. క్రీడా ప్రాంగణంతో పాటు ఓపెన్ జిమ్ కూడా ఉపయోగానికి నోచుకోకపోవడంతో ఖర్చు చేసిన లక్షల రూపాయల ప్రజాధనం వృథా అవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ప్రాంగణమంతా పిచ్చిమొక్కలు, ముళ్లపొదలతో నిండిపోవడంతో విషసర్పాలు సంచరిస్తున్నాయంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మీడియా కథనాలతో స్పందించిన అధికారులు మొక్కలను తొలగించి పనులు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ మాటలకే పరిమితమైందని ప్రజలు చెబుతున్నారు.

**సెక్యూరిటీ గది ఉంది.. భద్రత లేదు..!**

ప్రాంగణంలో ప్రత్యేకంగా సెక్యూరిటీ గార్డు గది నిర్మించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క గార్డును కూడా నియమించలేదు. దీంతో రాత్రి వేళల్లో అసాంఘిక శక్తులు స్వేచ్ఛగా సంచరిస్తున్నాయి. ఇటీవల ప్రజలు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను ధ్వంసం చేసిన ఘటన కూడా చోటుచేసుకుంది. వీధి దీపాలు లేకపోవడం, సీసీ కెమెరాలు లేకపోవడం పరిస్థితిని మరింత దారుణంగా మార్చింది. గతంలో లైట్లు, కెమెరాలు ఏర్పాటు చేస్తామని అధికారులు ప్రకటించినా ఇప్పటి వరకు అమలు కాలేదు. ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్ పనులు నిలిచిపోవడంతో అక్కడ నిల్వ చేసిన ఇసుక, కంకర, ఇనుము వంటి సామాగ్రి మాయమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ ఆస్తులు క్రమంగా మాయం అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు.

**ప్రజల కోసమా..? బిల్లుల కోసమా..?**

క్రీడా ప్రాంగణం అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ ఫలితాలు మాత్రం కనిపించడం లేదు. ప్రారంభం కాకముందే వాకింగ్ ట్రాక్ దెబ్బతినడం ఓపెన్ జిమ్ పరికరాలు శిథిలమవడం, భద్రతా లోపాలు బయటపడటం వంటి పరిణామాలు పనుల నాణ్యతపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ప్రజల అవసరాల కోసం పనులు చేస్తున్నారా..? లేక బిల్లుల కోసమే నిర్మాణాలు సాగిస్తున్నారా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**కార్పొరేషన్ హోదా వచ్చింది.. అభివృద్ధి ఎక్కడ..?**

మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్‌గా ఎదిగిన కొత్తగూడెంలో అభివృద్ధి పనులు వేగవంతం కావాల్సి ఉండగా పరిస్థితి ఇందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. క్రీడా ప్రాంగణం పూర్తి చేయాలని, భద్రతా చర్యలు చేపట్టాలని ప్రజలకు అందుబాటులోకి తేవాలని స్థానికులు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయిందని అంటున్నారు. 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ ఇటీవల ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అయినప్పటికీ పనుల్లో మార్పు కనిపించడం లేదు. కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న తెలంగాణ క్రీడా ప్రాంగణం, లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రజలకు ఎప్పుడు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయో.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట ఎప్పుడు పడుతుందో అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

## ఎమ్మెల్యే సహకారంతో మర్కోడులోకనకదుర్గ గుడికి బోర్ నిర్మాణం

ఆళ్ళపల్లి,జూన్5.(ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్ళపల్లి మండలం మర్కోడు గ్రామపంచాయతీలో శుక్రవారం శ్రీ కనక దుర్గమ్మ గుడి వద్ద బోర్ నిర్మాణం చేపట్టారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహకారంతో, స్థానిక సర్పంచ్ శ్రీమతి సుతారి రమాదేవి, ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ ఆధ్వర్యంలో గుడి వద్ద కొబ్బరికాయలు కొట్టి పని ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య, సీనియర్ నాయకులు సుతారి కృష్ణ, తాళ్ళపల్లి వేంకన్న,మహిళలు గ్రామ ప్రజలు. పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యువతి మృతి వెనక అసలు కారణాలేమిటి

**కొత్తగూడెంలో చర్చనీయాంశంగా మారిన ఘటన**

**పలు కోణాల్లో విచారణ జరిపితేనే వెలుగులోకి వచ్చే నిజాలు**

**అధికారుల చొరవ కోరుతున్న స్థానికులు**



కొత్తగూడెం, జూన్ 5 ( ప్రజాజ్యోతి )

సింగరేణి సంస్థలో అప్రెంటీస్‌గా శిక్షణ పొందుతున్న ఓ యువతి మృతి ఘటన కొత్తగూడెం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. యువతి మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ప్రచారం జరుగుతుండగా ఆమె మృతికి దారితీసిన పరిస్థితులు ఏమిటన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. అందుబాటులో ఉన్న సమాచారం మేరకు మహబూబాబాద్ జిల్లా బయ్యారం ప్రాంతానికి చెందిన యువతి రామవరం ప్రాంతంలో అద్దెకు నివాసం ఉంటూ సింగరేణి పరిధిలో అప్రెంటీస్ శిక్షణ పొందుతున్నట్లు తెలిసింది. ఇటీవల అస్వస్థతకు గురైన ఆమెకు కొత్తగూడెంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స అందించి అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు సమాచారం. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలుస్తోంది. అయితే యువతి మృతికి దారితీసిన పరిస్థితులపై స్థానికంగా సోషల్ మీడియాలో వివిధ రకాల చర్చలు జరుగుతున్నాయి. ఉద్యోగ సంబంధిత అంశాలు, వ్యక్తిగత కారణాలు లేదా ఇతర పరిస్థితులు ఏవైనా ఈ ఘటనకు కారణమయ్యాయా అనే అంశాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అయితే ఇప్పటి వరకు సంబంధిత అధికారుల నుంచి పూర్తి వివరాలు వెల్లడికాకపోవడంతో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. యువతి చివరి రోజుల్లో ఎదుర్కొన్న పరిస్థితులు, ఆమెతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తులు, ఉద్యోగ వాతావరణం, వ్యక్తిగత సమస్యలు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు యువతి మృతికి గల అసలు కారణాలను గుర్తించేందుకు సంబంధిత అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వాస్తవాలు బయటకు వస్తే ప్రస్తుతం కొనసాగుతున్న ఊహాగానాలు, ప్రచారాలకు తెరపడే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఈ వెర్షన్ పత్రికా కథన శైలిలో ఉంది మరియు నిర్ధారణ లేని వ్యక్తిగత ఆరోపణలు లేదా పేర్లు ప్రస్తావించకుండా ప్రశ్నలను లేవనెత్తుతుంది.

## విద్యుత్ షాక్.. రెండు గేదెలు మృతి

### షాక్ ఒక కోతి, పాము మృతి

**టేకులపల్లి,జూన్05,(ప్రజాజ్యోతి:**



విద్యుత్ షాక్ తగిలి రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన శుక్రవారం టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి గ్రామానికి చెందిన జాలాది శ్రీను రెండు పాడి గేదెలు ఉన్నాయి. వాటి నుంచి సేకరించిన పాలతోనే తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవిస్తున్నాడు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే గేదెలు మృతి చెందాయని బాధితుడు, గ్రామస్తులు ఆరోపించారు. చనిపోయిన గేదెల విలువ సుమారు రూ.2 లక్షల వరకు ఉంటుందని బాధితుడు విలపించాడు. ప్రభుత్వం,ఉన్నత అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించి ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు. అదే ప్రాంతంలో ఒక కోతి, ఒక నాగుపాము విద్యుత్ షాక్కు మృతి చెందడం జరిగింది.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**ఇల్లందు, జూన్ 5, (ప్రజాజ్యోతి:**



నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామలింగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొక్కను నాటి మానవ ప్రాణాలను కాపాడాలన్నారు. కాలుష్య నివారణకు మొక్కలు నాటడమే ప్రధాన మార్గమని, ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని కోరారు. మొక్కలను మనం సంరక్షిస్తే మనలను మొక్కలు సంరక్షిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ తోర్రి జాన్, ఆఫీసర్ కాలం ప్రసాద్ బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది భూపాల్, చైతన్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే భావితరాల భద్రత

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత పిలుపు**



**కొత్తగూడెం, జూన్ 5 ( ప్రజాజ్యోతి )**
పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని, ప్రకృతిని కాపాడడం ద్వారా భావితరాలకు సురక్షితమైన భవిష్యత్తును అందించవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరమైందన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. మొక్కల పెంపకం ద్వారా పచ్చదనాన్ని పెంచడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడవచ్చన్నారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. జిల్లా కోర్టు ప్రాంగణం నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.

## సీపీఐలో పలు కుటుంబాల చేరిక

**ఎర్ర కండువాలు కప్పి ఆహ్వానించిన జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా**



**చుంచుపల్లి జూన్ 5 ( ప్రజాజ్యోతి )**
చుంచుపల్లి మండలం అంబేద్కర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన పలు కుటుంబాల సభ్యులు శుక్రవారం సీపీఐలో చేరారు. కొత్తగూడెంలోని సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా వారికి ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం పోరాడుతున్న పార్టీ అని అన్నారు. కొత్తగా పార్టీలో చేరిన సభ్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అంబేద్కర్ నగర్ అభివృద్ధి, అక్కడి సమస్యల పరిష్కారానికి సీపీఐ కట్టుబడి ఉందన్నారు. పార్టీలో చేరిన వారిలో పోతురాజు శ్రీను, మధు, ఎం. పుల్లయ్య, ఇనుగంటి రాజు, మహేష్, సారయ్య, భాస్కర్, పరిశుద్ధ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, నీదల సుధాకర్, మన్నెం వెంకన్న, జగదంబ, మేఘనాథ్, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు ప్రోత్సాహం టాపర్లకు సన్మానం

**ఇంపాక్ట్, తొలి అడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందన సభ**

**ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపు**



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 5, ప్రజా జ్యోతి:**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఇంపాక్ట్, తొలి అడుగు ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, చంద్రుగొండ మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలలో ఇటీవల నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రత్యేక అభినందన సభను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో ఇంపాక్ట్, తొలి అడుగు ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే తమ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యారంగంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి అభినందించడం ద్వారా ఇతర విద్యార్థులకు కూడా స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం ఆనందకరమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని తెలిపారు. పోటీ ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విద్యలో మరింత రాణించేలా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.అనంతరం పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తమ తల్లిదండ్రులు, పాఠశాలలు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పర్సా వెంకట్, సీనియర్ నాయకుడు బానోత్ భీముడు, ఇంపాక్ట్, తొలి అడుగు ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మురుగునీటి చెరువుగా మారిన సిమెంట్ రహదారి

**చిన్న వర్షానికే జలమయం అవుతున్న సిమెంట్ రహదారి**

**దుర్గంధం, దోమలతో స్థానికుల ఇబ్బందులు - శాశ్వత పరిష్కారం కోరుతున్న గ్రామస్థులు**



**అన్నపురెడ్డిపల్లి, జూన్ 5, ప్రజా జ్యోతి:**
అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయానికి సమీపంలో ఉన్న సిమెంట్ రహదారి మురుగునీటి చెరువును తలపిస్తూ స్థానికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. గ్రామ పాలనా కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఈ పరిస్థితి నెలకొనడం పట్ల గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సిమెంట్ రహదారి తగిన ఎత్తులో లేకపోవడం, వర్షపు నీరు మరియు మురుగునీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో చిన్నపాటి వర్షం కురిసినా రోడ్డంతా నీటితో నిండిపోతోంది. నీరు రోజుల తరబడి నిల్వ ఉండటంతో రహదారి మురుగునీటి చెరువుగా మారి తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతోంది. దీంతో ఆ మార్గంలో నడిచే ప్రజలు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.నిల్వ ఉన్న నీటిలో దోమలు విపరీతంగా పెరుగుతుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతు న్నారు. రానున్న వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని, అంటువ్యాధులు ప్రబలితే అందుకు బాధ్యులెవరు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే ఈ సమస్య సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమస్య అందరికీ కనిపిస్తున్నప్పటికీ పట్టించుకునే వారు లేకపోవడం బాధాకరమని వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రహదారిపై నిలిచిన నీటిని తొలగించడంతో పాటు మురుగునీటి పారుదలకు తగిన కాలువల నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అర్ధరాత్రి భద్రాచలం పోలీసుల అప్రమత్తత

**ఫోన్ వెళ్లిన ఐదు నిమిషాల్లోనే ఘటన స్థలంకు చేరుకున్న పోలీసులు**

**ద్విచక్ర వాహన చోరీ యత్నాన్ని అడ్డుకున్న పోలీసులు**

**భద్రాచలం టౌన్ , జూన్ 5 , ప్రజాజ్యోతి**
భద్రాచలం పోలీసులు అప్రమత్తతో పాటు బైక్ దొంగను పట్టుకునేందుకు చాకచక్యంగా వ్యవహరించిన ఘటన ఇది. పట్టణంలోని అశోక్ నగర్ కాలనీ, కౌసర్ మసీదు వీధిలో గురువారం అర్ధరాత్రి సుమారు 2 గంటల సమయంలో ఓ వ్యక్తి ఇంటి ముందు నిలిపి ఉంచిన మోటార్‌సైకిల్‌ను దొంగిలించేందుకు ప్రయత్నించాడు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని స్థానికులు సీసీ కెమెరాల ద్వారా గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సమాచారం అందుకున్న భద్రాచలం పోలీసులఉ కేవలం ఐదు నిమిషాల్లోనే ఘటనాస్థలికి




చేరుకున్నారు. సినిమా తరహాలో చాకచక్యంగా వ్యవహరించి పరారయ్యేందుకు ప్రయత్నించిన దొంగను పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ ఘటనతో కాలనీవాసులు పోలీసుల పనితీరును అభినందిస్తున్నారు. ఈ దాడిలో పట్టణ సీఐ నాగరాజు, ఎస్సై పతీష్, ఎస్సై శ్యాము సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

# ఇసుకాసురుల కబంధ హస్తాల్లో ఏజెన్సీ..!

- పెసా చట్టానికి పాతర... గిరిజన హక్కులకు గొడ్డలిపెట్టు
- బినామీల దందాతో కోట్లాది ప్రభుత్వ ఆదాయానికి గండి
- గోదారమ్మ గర్భాన్ని తోడేస్తూ... "నన్ను కాపాడండి" అంటూ ఘోషిస్తున్న గోదావరి



**మణుగూరు, జూన్ 05 (ప్రజాజ్యోతి) :**
ఒకవైపు గిరిజనుల హక్కులు కాలరాయబడుతున్నాయి.. మరోవైపు గోదారమ్మ గర్భాన్ని యంత్రాలతో చీల్చి ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరులో పెసా చట్టాన్ని తుంగలో తొక్కి, గిరిజన సొసైటీల పేరుతో బినామీ కాంట్రాక్టర్లు సాగిస్తున్న ఇసుక దందా పర్యావరణాన్ని, ప్రభుత్వ ఆదాయాన్ని, గిరిజనుల జీవనాధారాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గోదావరి గర్భాన్ని లోతుల వరకు తోడేస్తూ ప్రకృతి సంపదను కొల్లగొడుతుండటంతో "నన్ను కాపాడండి" అంటూ గోదారమ్మ ఘోషిస్తున్నా పాలకులకు, అధికారులకు వినిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మణుగూరు మండల పరిధిలోని చినరాయిగూడెం, అన్నారం, పద్మగూడెం, గుండ్లసింగారం, తిర్లాపురం, రామానుజవరం, సాంబాయి గూడెం, దమ్మక్కపేట తదితర గ్రామాల పరిధిలో సీతమ్మసాగర్ పూడికతీత పేరుతో భారీ ఎత్తున ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయి. రికార్డుల ప్రకారం ఇవన్నీ గిరిజన సొసైటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కనిపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. భారీ యంత్రాలు, టిప్పర్లు, ప్రొక్లెన్లు, జేసీబీలు వినియోగిస్తూ ఇసుకను పెద్ద ఎత్తున తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**రికార్డుల్లో గిరిజన సొసైటీలు... వాస్తవంలో బినామీల పెత్తనం**
మండలంలో డజనుకు పైగా ఇసుక ర్యాంపులు గిరిజన సొసైటీల పేరుతో కొనసాగుతున్నాయి. అయితే వాటి నిర్వహణ, ఆర్థిక లావాదేవీలు, యంత్ర సామగ్రి అన్నీ గిరిజనేతర కాంట్రాక్టర్ల ఆధీనంలో ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి. గిరిజనులకు స్వల్ప మొత్తాలు చెల్లించి, వారి పేర్లను మాత్రమే వినియోగిస్తున్నారని పలువురు మేధావులు విమర్శిస్తున్నారు. కోట్ల రూపాయల లాభాలు మాత్రం బినామీ వ్యవస్థ ద్వారా కొందరి చేతుల్లోనే కేంద్రీకృతమవుతున్నాయని అంటున్నారు.

**పెసా చట్టానికి పాతర**
ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో గ్రామసభలకే అత్యున్నత అధికారం కల్పిస్తూ 1996లో కేంద్ర ప్రభుత్వం పెసా చట్టాన్ని తీసుకొచ్చింది. గ్రామసభ అనుమతి లేకుండా సహజ వనరుల వినియోగం జరగరాదు. కానీ మణుగూరు ప్రాంతంలో గ్రామసభల తీర్మానాలను పక్కనబెట్టి ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. చట్టం ఉన్నా అమలు లేకపోవడంతో గిరిజనుల స్వపరిపాలన హక్కులు ప్రశ్నార్థకంగా మారాయని గిరిజన సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**గిరిజన హక్కుల గొంతుకోత**
గ్రామసభల్లో వ్యతిరేక తీర్మానాలు చేసినా పట్టించుకోకపోవడం, స్థానికుల అభ్యంతరాలను నిర్లక్ష్యం చేయడం, గిరిజనుల పేర్లతోనే వారి సంపదను దోచుకోవడం వంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. "జల్-జంగల్-జమీన్" హక్కులతో పాటు ఇప్పుడు ఇసుకపై హక్కులను కూడా కోల్పోతున్నామని ఆదివాసీలు వాపోతున్నారు. తమ కళ్ల ముందే తమ ప్రాంత సంపద తరలిపోతుంటే నిస్సహాయంగా చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు.ప్రభుత్వ ఖజానాకు భారీ గండి రోజుకు వందల సంఖ్యలో లారీల ద్వారా ఇసుక తరలిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి రావాల్సిన సీనరేజ్, రాయల్టీ, డీఎంఎఫ్, జీఎస్టీ ఆదాయంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. డీసిల్టింగ్ పేరుతో జరుగుతున్న కార్యకలాపాల్లో పారదర్శకత లేకపోవడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ అవసరమని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**గోదారమ్మ ఘోష వినిపించదా..?**
ఇసుక తవ్వకాలతో గోదావరి నదీ గర్భం లోతుగా మారుతోంది. భూగర్భ జలాలు తగ్గిపోతుండగా, నది తీర ప్రాంతాల్లో బోర్లు ఎండిపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. జలచరాల ఆవాసాలు నాశనం కావడంతో పాటు నదీ పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. నది మధ్యలో రహదారులు నిర్మించడం వల్ల వరద ప్రవాహానికి ఆటంకం ఏర్పడి భవిష్యత్తులో వరద ముప్పు పెరిగే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. ఒకప్పుడు గలగలా పారుతూ లక్షలాది మందికి జీవనాధారంగా నిలిచిన గోదారమ్మ నేడు ఇసుకాసురుల దోపిడీకి బలై గర్భాన్ని కోల్పోతూ గగ్గోలు పెడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "నా ఒడిని దోచుకుంటున్నారు.. నా గర్భాన్ని ఖాళీ చేస్తున్నారు... నన్ను కాపాడండి" అంటూ గోదారమ్మ ఘోషిస్తున్నా వినేవారే లేరా అని ప్రశ్నిస్తున్నారు.

**చర్యలు ఎప్పుడూ..?**
ఇప్పటికైనా ప్రభుత్వం, టీఎస్ఎండీసీ, సంబంధిత శాఖల అధికారులు స్పందించి అక్రమ ఇసుక తవ్వకాలపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని, బినామీ వ్యవస్థను నిర్మూలించాలని, పెసా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గోదావరిని కాపాడి, గిరిజన హక్కులను పరిరక్షించి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతమంతటా ఒక్కటే ప్రశ్న వినిపిస్తోంది... "గోదారమ్మ ఘోష పాలకులకు వినిపించదా..?".

## భూభారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 05 ,(ప్రజా జ్యోతి)**
జిల్లాలో భూభారతి, సాదా బైనామా, ఇతర భూసేకరణకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలసి అశ్వాపురం, మణుగూరు, పినపాక, అశ్వారావుపేట, దమ్మపేట, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల తహసీల్దార్లు, ఆర్ఐలు, సర్వేయర్లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలాల వారీగా భూభారతి దరఖాస్తులు, సాదా బైనామా కేసులు, భూసేకరణ అంశాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భూ సమస్యల పరిష్కారంలో జాప్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూభారతి, సాదా బైనామా దరఖాస్తుల




పరిశీలనలో పూర్తి పా ం ద ం్ ్శ క త్ పాటించాలని, అర్హులైన ల బ్ధి దా ం ు ల క ు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ దరఖాస్తుల సంఖ్యను తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. మ్యూటేషన్లు, వారసత్వ హక్కుల నమోదు, ఇతర రెవెన్యూ సేవలకు సంబంధించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు.అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ అంశాలను కూడా నిరంతరం పర్యవేక్షించాలని, పరిహారం చెల్లింపులు, భూ స్వాధీనం ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించడం ప్రతి అధికారి బాధ్యత అని అన్నారు .ఈ సమావేశంలో సంబంధిత తహసీల్దార్లు, గిర్దావర్లు, సర్వేయర్లు, కలెక్టరేట్‌కు చెందిన సంబంధిత శాఖల సూపరింటెండెంట్లు పాల్గొని మండలాల వారీగా వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదించారు. వివిధ భూ సంబంధిత అంశాలపై చర్చించి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

## పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో చేరికలు పెంచాలి


### జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 05 ,(ప్రజాజ్యోతి)**
పాలిటెక్నిక్ కళాశాలలు , ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల చేరికలు పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అడ్మిషన్లపై కళాశాల ప్రిన్సిపాళ్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలను పెంపొందించేలా పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఆధునిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ఈ అవకాశాలను విదార్థులు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.ముఖ్యంగా మణుగూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ఆశించిన స్థాయిలో నమోదు కావడం లేదని ,. చేరికలు పెరిగేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు , వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో అందుబాటులో ఉన్న కోర్సులు, మౌలిక సదుపాయాలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను ప్రభుత్వ పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల వైపు ఆకర్షించే చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి కళాశాల నిర్దేశిత ప్రవేశాల లక్ష్యాలను సాధించేందుకు ప్రిన్సిపాళ్లు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అడ్మిషన్ల శాతం పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో కోర్సులకు సంబంధించి గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, పాలిటెక్నిక్,ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

## నక్సలైట్ల ఆయుధాలు స్వాధీనం

**చర్ల , జూన్ 05:(ప్రజా జ్యోతి ):**



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలు చేపట్టిన కూంబింగ్ ఆపరేషన్‌లో నక్సలైట్లు గతంలో దాచిపెట్టిన ఆయుధాలు మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నక్సల్ కార్యకలాపాల నియంత్రణ కోసం నిర్వహిస్తున్న ఏరియా డామినేషన్ కార్యక్రమంలో భాగంగా ఈ విజయాన్ని సాధించారు.కిస్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమ్మాడోంగ్ అటవీ ప్రాంతంలోని కొండ ప్రాంతంలో నక్సలైట్లు రహస్యంగా నిల్వ ఉంచిన డంప్‌ను భద్రతా బలగాలు గుర్తించాయి. గతంలో నక్సల్ సంస్థలో పనిచేసి అనంతరం లొంగిపోయిన వ్యక్తులు అందించిన సమాచారంతో ప్రత్యేక గాలింపు చేపట్టగా ఈ ఆయుధ నిల్వ వెలుగులోకి వచ్చింది.గాలింపు సందర్భంగా ఒక ఇన్సాస్ రైఫిల్, 49 ఇన్సాస్ కాట్రిడ్జ్‌లు, 12 ఎస్ఎల్ఆర్ కాట్రిడ్జ్‌లు, 27 .303 కాట్రిడ్జ్‌లు, 16 ఎనిమిది ఎంఎం కాట్రిడ్జ్‌లు, 7 మస్కెట్ కాట్రిడ్జ్‌లు, 7 పన్నెండు బోర్ కాట్రిడ్జ్‌లు, రెండు బండిళ్ల కార్డెక్స్ వైర్ (సుమారు 30 మీటర్లు), మూడు ఇన్సాస్ మ్యాగజైన్లు, ఆరు వైర్‌లెస్ సెల్‌లు, ఒక పౌచ్, ఒక స్టీల్ డబ్బాను స్వాధీనం చేసుకున్నారు.ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను మరింత పటిష్టం చేయడంతో పాటు నక్సల్ కార్యకలాపాలను అణచివేసేందుకు ఇలాంటి కూంబింగ్, గాలింపు చర్యలు నిరంతరం కొనసాగుతాయని సుక్మా జిల్లా పోలీసు అధికారులు తెలిపారు.